శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## జిల్లా కలెక్టర్‌ను సత్కరించిన కృష్ణాపట్నం దేవస్థానాల చైర్మన్ మామిడాల



**ముత్తుకూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలం లోని నేలటూరు, పైనాపురం, కృష్ణాపట్నం పంచాయితీలోని గోపాలపురంకు శనివారం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పర్యటనలో భాగంగా కృష్ణపట్నం దేవస్థానాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు శాలువాతో సత్కరించారు. ఆయన వెంట కృష్ణపట్నం టిడిపి పగడాల సతీష్, శేఖర్, పోతయ్య, కృష్ణపట్నం టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్



**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 30వ తేది వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని, ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలంటే స్థానిక పోలీస్ అధికారి నుంచి ముందుగా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ స్పష్టం చేశారు. ఎదైనా ప్రాంతంలో శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉంటే, పోలీస్ అధికారి ఆ సమావేశాన్ని నిషేధించవచ్చు లేదా ఆంక్షలు విధించవచ్చున్నారు. అనుమతి లేకుండా మీటింగ్, ర్యాలీలు గానీ ఏమైనా నిర్వహిస్తే పోలీస్ ఉన్నతాధికారులు అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన యెడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## వివిధ అంశాలపై ప్రిన్సిపల్ సెక్రటరీ, సి.డి. ఎమ్.ఏ ల వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 30,ప్రభాతవార్త :** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ లు వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కాన్ఫరెన్స్ విభాగం నుంచి నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, అన్ని విభాగాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఎల్ఆర్ఎస్, ఎల్.పి.ఎస్ పథకాల అమలు, వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు, వర్షపు నీరు సాఫీగా ప్రవహించేందుకు అవసరమైన కాలువల పూడికతీత పనులు, డ్రైను కాలువలపై అక్రమ నిర్మాణాల తొలగింపు, ఇంటింటి చెత్త సేకరణ, ఆస్థి పన్నుల వసూళ్లు, భవన నిర్మాణాల అనుమతులు, సర్వీస్ లెవెల్ ఇండికేటర్స్, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర, రెడ్యూస్, రీ యూజ్, రీ సైకిల్ విధానం, డ్రైను కాలువల పూడికతీత, పచ్చదనం పెంపు, పార్కుల ఏర్పాటు, వీధి కుక్కలకు యాంటీరాబిస్ వ్యాక్సిన్, శస్త్ర చికిత్సలు, తదితర అంశాలపై నెల్లూరు నగర పాలక సంస్థ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వాటర్ టాక్స్, ట్రేడ్ లైసెన్స్, ఖాళీ స్థలముల పన్నులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్స్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, ఆస్తి పన్నులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వసూలు చేయాలని ఆదేశించారు. టాక్స్ పరిధిలో లేని వాటిని గుర్తించి టాక్స్ పరిధిలో కి తీసుకుని రావలసిందిగా ఆదేశించారు .ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ వాసు బాబు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్ లు, పాల్గొన్నారు.

## రౌడీలను పెంచిపోసిందే శ్రీధర్ రెడ్డి - కాకాని




**నెల్లూరు రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా రాజకీయాల్లో కొత్త సంస్కృతి మొదలైందని ఎమ్మెల్యేలు టార్గెట్ చేస్తూ రాజకీయం విచిత్ర పోకడలకు తలపిస్తుందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. దానికి ఉదాహరణ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఆడుతున్న హైడ్రామా అని ఫైర్ అయ్యారు. నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీధర్ రెడ్డి ప్రవర్తన చూస్తుంటే విచిత్రంగా ఉందని ఆయన చేరదీసి రౌడీలను ప్రోత్సహించి ఇప్పుడు వారే అతనిపై కుట్ర చేస్తుంటే ఆ మరకని వైసిపికి జగన్ మోహన్ రెడ్డి పై రుద్దామని చూడడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలో ఎంతోమంది రౌడీలను తయారుచేసిన ఘనత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని అలాంటిది ఇప్పుడు ఆ రౌడీలు వైసిపి వాళ్ళు అని చెప్పడం ఆస్వాస్పదంగా ఉందన్నారు. రోజురోజుకీ నెల్లూరు రాజకీయాల్లో పరిస్థితి అద్వానంగా ఉందని నిన్నగాక మొన్న మాజీ కావలి ఎమ్మెల్యే పై హత్యాయత్నం కేసు. దానికి ముందు మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై హత్యాయత్నం కేసు. ఎక్కడ చూసినా వైసిపి మాజీ ఎమ్మెల్యేలు మంత్రులపై అక్రమ కేసులు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తార స్థాయికి చేరేయని అన్నారు. నెల్లూరు జిల్లాలో ఎస్పీ పనితీరు అధ్వానంగా ఉందని ఇప్పటివరకు కూటమి ప్రభుత్వ ఏర్పడ్డాక ఇన్ని దారుణాలు జరుగుతున్న ఈ ఒక్క కేసుపై సరేనా దర్యాప్తు లేదన్నారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్ అట్టర్ ఫ్లాప్ అయిందని తెలిపారు. శ్రీధర్ రెడ్డికి దమ్ముంటే సిబిఐ విచారణ ఏపించుకుని తనపై హత్యాయత్నానికి కుట్ర చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## మూడవ రోజు కొనసాగిన లేడీ డాన్ విచారణ




**కోవూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** కోవూరులోని పోలీస్‌స్టేషన్ సర్కిల్ కార్యాలయంలో లేడీ డాన్ అరుణ సుదీర్ఘ విచారణ శనివారం మూడవరోజు కొనసాగింది. ప్రధానంగా శనివారం చేపట్టిన విచారణలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ కూడా పాల్గొనడం జరిగింది. ఉదయం 8 గంటల నుంచి 5 గంటల వరకు అరుణను అడిషనల్ ఎస్పీ సౌజన్య, సీఐ సుధాకర్‌రెడ్డి సుదీర్ఘ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులకు పలు కీలకమైన విషయాలు అరుణ సూత్రప్రాయంగా వెల్లడించిందని సమాచారం. మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీ ముగియడంతో ఆదివారం ఒంగోలు జైలుకు అరుణను తరలించే అవకాశం ఉన్నట్లు పోలీస్ వర్గాలు తెలియజేశాయి.

## నెల్లూరు పురవీధుల్లో మహిళల స్త్రీ శక్తి భారీ ర్యాలీ

- థాంక్యూ సీఎం సార్ అంటూ హోరెత్తిన నినాదాలు
- సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అంటూ ముందుకు నడిచిన మహిళామణులు
- కూటమి ప్రభుత్వం పథకాల అమలుపై మహిళల హర్షధ్వానాలు






**నెల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త-వైద్యం** సంక్షేమ పథకాలను అమలు చేయడం అన్ని ప్రభుత్వాలు చేసే పనే, కానీ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చినా, ఖజానా ఖాళీ చేసి వెళ్లినా, ఏ మాత్రం తడబడకుండా పథకాల అమలు విషయంలో తన చిత్తశుద్ధి నిరూపించుకుంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే సూపర్‌సిక్స్ హామీలను పట్టాలెక్కించింది. అధికారంలోకి వచ్చి రాగానే పెన్షన్ల పెంపు ద్వారా తన చిత్తశుద్ధి నిరూపించుకుంది. పెన్షన్లు పెంచడమే కాదు, బకాయిలు కూడా చెల్లించి మంచి మనసు చాటుకున్నారు. సీఎం చంద్రబాబు, వృద్దులు, వితంతువులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రతస్తులు, ఇలా అందరికి పెన్షన్లు పెంచారు. ఏడాదికి రూ.33వేల కోట్లు కేవలం పెన్షన్ల కోసమే ఖర్చు చేయడం ఈ ప్రభుత్వం ఘనత అనే చెప్పుకోవాలి. తల్లికి వందనం ద్వారా ఎంత మంది పిల్లలుంటే అందరికి పథకాన్ని వర్తింపచేయడం మరో సాహసం అనే చెప్పాలి. ప్రతి పిల్లవాడికి రూ.15వేలు చొప్పున తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ప్రభుత్వం అన్నదాత సుఖీభవ రైతులకు ఇచ్చే ఆర్ధిక సాయాన్ని రూ.20వేలకు పెంచింది. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తోంది. స్త్రీ శక్తి పథకం ద్వారా మమిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే తొలి సంతకాన్ని మెగా డీఎస్సీ ఫైలుపై చేసి ఏడాదిన్నరలోనే రిక్రూట్‌మెంట్ కూడా పూర్తి చేసి 16వేల మందికి పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వబోతోంది. కూటమి ప్రభుత్వం ఇవన్నీ ప్రచారం కోసం చెబుతున్న మాటలు కాదు, ప్రచార ఆర్భాటాలు ఎంత మాత్రం కాదు, హామీలు అమలైన వేళ మహిళామణులు స్వచ్ఛందంగా తరలి వచ్చి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నెల్లూరు పురవీధుల్లో మహిళలు ప్రభుత్వానికి ధన్యవాద ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి మొదలైన ఈ ర్యాలీ పప్పుల వీధి వరకు సాగింది. దారి పొడవునా మహిళలు నినాదాలతో హోరెత్తించారు. సూపర్ సిక్స్- సూపర్ హిట్ అంటూ ప్రభుత్వానికి మద్దతుగా నినాదాలు చేశారు. నెల్లూరు నగరంలో జరిగిన ఈ ర్యాలీ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం అయింది. 5వేల మంది వస్తారని అంచనా వేస్తే దాదాపు 10 వేల మందికి పైగా ర్యాలీలో పాల్గొన్నారని సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి ఆధ్వర్యంలో మహిళా నేతలు కదం తొక్కారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, నెల్లూరు సిటీ నియోజకవర్గ మహిళా క్లస్టర్లు కపిర రేవతి, విజయమ్మ, శ్రీలక్ష్మీ, అంచురు జానకి, మంజుల, శిల్పా, చందన, గౌసున్నీసా, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, బీజేపీ, జనసేన నేతలు , మహిళా కార్పొరేటర్లు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నెల్లూరు పురవీధుల్లో సూపర్‌సిక్స్ - సూపర్ హిట్ అంటూ నినాదాలు చేస్తూ మహిళలు ముందుకు కదిలారు. సూపర్ సిక్స్ పథకాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో మహిళా నేతలు ప్రసంగించారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూడా సూపర్‌సిక్స్ పథకాలను అమలులో పెట్టిన సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. పొంగూరు రమాదేవి సూపర్‌సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని చెప్పారు. దానికి నిదర్శనం నెల్లూరు పురవీధుల్లో కనబడిన మహిళాలేనని అన్నారు. మహిళలు స్వచ్ఛంగా ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లి చెప్పామని, అప్పట్లో ప్రత్యర్ధులు తమని హేళన చేశారని, నిధులు లేవన్నారు. కానీ ఇప్పుడు ఆ పథకాలను అమలు చేసి చూపించామని చెప్పారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ సీఎం జగన్ పరదాల ముఖ్యమంత్రి అని, ఆయన ఎప్పుడూ జనంలోకి రాలేదని విమర్శించారు. నిధులున్నా లేకపోయినా తమ సీఎం చంద్రబాబు పతకాలు అమలు చేసి చూపించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నెల్లూరు నుంచి మంత్రి అయిన వారు ఖజానా ఖాళీ అని చెప్పారని, కానీ నేటిమంత్రి నారాయణ హయాంలో నెల్లూరుకి నిధుల వెల్లువ వచ్చిందన్నారు. నారాయణ మాటలు చెప్పే మంత్రి కాదని, పని చేసే మంత్రి అని వివరించారు. ఈ కార్యక్రమానికి వచ్చి మహిళలకు మద్దతిచ్చిన మంత్రి నారాయణకి ఆమె ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరులో జరిగిన ఈ కార్యక్రమం ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న అభిమానానికి నిదర్శనం అని అన్నారు. మంత్రి నారాయణ 2014-19 మధ్య కాలంలో నెల్లూరు నగర అభివృద్ధి కోసం తాను చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. 2014-19 నుంచి రూ.960 కోట్లు ఖర్చు పెట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరా ఫైప్ లైన్ల నిర్మాణం చేపట్టామని, దాదాపు 90శాతం పనులు పూర్తి చేశామని అన్నారు. మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయకుండా వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేసిందని, ప్రజల్ని మోసం చేసిందని అన్నారు. తిరిగి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన నిధుల్ని విడుదల చేయించామని చెప్పారు నారాయణ రూ.165 కోట్లు విడుదల చేయించి నెల్లూరుని సుందరంగా మార్చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ చివరిలోగా డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు పూర్తవుతుందని, మరో ఏడాదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కూడా పూర్తవుతుందన్నారు. దోమలు లేని నగరంగా నెల్లూరుని మార్చేస్తున్నట్లు తెలిపారు. నిధులు ఉండి పథకాలు అమలు చేయలేదని, కేవలం ఇచ్చిన మాట కోసమే సూపర్‌సిక్స్ పథకాలను ఇంత త్వరగా అములోకి తెచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్పలా మార్చిందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి ఉంచారన్నారు. అయినా కూడా తాము పథకాలు అమలు చేశామని చెప్పారు. సూపర్‌సిక్స్ పథకాల అమలులో తమ చిత్తశుద్దిని నిరూపించుకున్నామని చెప్పారు. స్త్రీ శక్తి ర్యాలీలో పాల్గొన్న మహిళలకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు.

## గత ప్రభుత్వంలో ఉన్నవి మూసేశారు.. స్టార్ట్ చేసినవి ఆపేశారు

- పరిపాలన అంటే ప్రజలకు ఏమి కావాలో తెలుసుకొని అది చేయడం
- నెల్లూరు 15వ డివిజన్లో రౌండ్ తూము వద్ద రోడ్డును ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ
- గత ప్రభుత్వ పాలనపై తీవ్ర స్థాయిలో మండిపాటు
- రాష్ట్రంలో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేశారంటూ ధ్వజం
- సీఎం చంద్రబాబునాయుడు వ్యూహాత్మక పాలనతో ఇప్పుడిప్పుడే గాడిలో పడుతున్న రాష్ట్ర అభివృద్ది
- జూన్ 2026 నాటికి నెల్లూరులో డ్రైన్లు అన్ని పూర్తి చేస్తాం
- రైల్వే ఆక్‌ల వద్ద బ్రిడ్జిల ఏర్పాటుకు ప్రతిపాదనలు



**నెల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త-వైద్యం** పరిపాలన అంటే ప్రజలకు ఏం కావాలో అది చేయడమేనని, గత ప్రభుత్వం మాదిరిగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం కాదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 15వ డివిజన్లో రౌండ్ తూము వద్ద రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి మంత్రి నారాయణ పాల్గొన్నారు. డివిజన్‌కి విచ్చేసిన మంత్రికి స్థానిక ప్రజలు, టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.

**రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ**

నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 45వ డివిజన్ నుంచి 15,16డివిజన్లకు రాకపోకలు సాగించేందుకు అనువుగా రౌండ్ తూము వద్ద రోడ్డును ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఇక్కడ రౌంట్ తూము నిర్మించాలని 2014-19 టీడీపీ హయాంలోనే ప్రతిపాదనలు చేశామన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన గత ప్రభుత్వం కేవలం టీడీపీ హయాంలో చేపట్టిన పనులను నిలుపుదల చేయాలని మా మీద కక్షతో రౌండ్ తూము వద్ద పనులను ఆపేశారని మండిపడ్డారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి రౌండ్ తూము వద్ద పనులను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. తద్వారా 15,16వ డివిజన్ల ప్రజలు 45వ డివిజన్‌లోకి వచ్చేందుకు రాకపోకలకు అనువుగా ఉంటుందని తెలిపారు. పరిపాలన అంటే ప్రజల అవసరాలను తెలుసుకొని సేవ చేయడమేనని మంత్రి హితబోధ చేశారు. టీడీపీ హయాంలో చేపట్టిన పనులన్నీ మూసేశారని, అభివృద్ధి పనులన్ని ఆపేశారని మంత్రి మండిపడ్డారు. ప్రస్తుతం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం హయాంలో నగరంలో సుపరిపాలన కొనసాగుతుందన్నారు. ఆరు మదర్ వాటర్ ప్లాంట్ ద్వారా ఆరు లక్షల లీటర్ల నీటిని త్వరలో ప్రజల ఇంటికి అందించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా నగరంలో మరికొన్ని బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల్లో రైల్వే ట్రాక్‌ల వద్ద కూడా అండర్ పాస్ బ్రిడ్జిల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిర్వాహకం వల్ల ఖజానా ఖాళీ చేసి 10 లక్షల కోట్ల మేర అప్పులు చేసి వెళ్ళిపోయారని మంత్రి మండిపడ్డారు. ప్రస్తుతం ప్రజలు కట్టే పనులన్నీ ఆ అప్పులు తీర్చడానికి కూడా సరిపోవడం లేదన్నారు. అయినప్పటికీ విజనరీ నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యూహాత్మక పరిపాలనతో రాష్ట్రం పురోభివృద్ధి చెందుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు నగరంలో జూన్ 2026 నాటికి డ్రైన్స్ పనులన్నీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు కాస్తంత సమయం ఇస్తే అన్నీ చేసి చూపిస్తామని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు, కమీషనర్ నందన్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, 15వ డివిజన్ కార్పొరేటర్ గణేశం సుజాత వెంకటేశ్వం్రెడ్డి, 15వ ప్రెసిడెంట్ చౌదరి, 16వ డివిజన్ కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, అధ్యక్షుడు సాయి, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## నన్ను చంపాలని రౌడీ షీటర్ల కుట్ర

- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
- బెదిరింపులకు భయపడను.. ప్రజల కోసం చివరి ఊపిరి వరకు పోరాటం చేస్తా : కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన వ్యక్తిగత ప్రమాదం గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ టిడిపి కార్యాలయంలో శనివారం విలేకరులతో సమావేశమైన ఆయన, రౌడీ షీటర్లు తనను హత్య చేయాలని కుట్ర చేశారని తెలియజేశారు. ఇటీవల విడుదలైన ఒక వీడియోను చూసి షాక్‌కి గురయ్యానని అన్నారు. నెల్లూరులో రాజకీయాలు ఎంతో హుందాగా రాష్ట్రంలోనే నెల్లూరు జిల్లాకు రాజకీయాలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని అలాంటిది ప్రశాంతంగా ఉన్న నెల్లూరులో రౌడీలు బహిరంగంగా మాట్లాడటం ఆందోళన కలిగించిందన్నారు. ఈ కుట్ర గురించి మూడు రోజుల కిందటే పోలీసు అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ, తనకు తెలపలేదు అని ఆయన అన్నారు. ఈ కుట్ర పోలీసులకు తెలిసిన దానిపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. రౌడీ షీటర్లు నన్ను చంపితే డబ్బు ఇస్తామనడం వల్ల, ఎవరు వారికి డబ్బు ఇస్తారో బయటపడాలనన్నారు. ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి నిజాన్ని వెలికితీయాలని పోలీసు శాఖను కోరారు. నాపై ఈ హత్య కుట్ర వెనుక ఎవరున్నారు తెలియకపోయినా వైసిపి నాయకులు దొంగ ఎవరంటే భుజాలు చందంగా వ్యవహరిస్తున్నారని వైఎస్ఆర్సిపి సోషల్ మీడియాలో సాక్షి ఛానల్ లో పత్రికలో అడ్డగోలు రాతలకు రాస్తున్నారని విమర్శించారు. ప్రజలకు జవాబిదారి తరంగా ఉండాల్సిన వైసీపీ నేతలు అసెంబ్లీకి రాకుండా తప్పించుకుంటున్నారని, తిరుగుతూ ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. రాజకీయాల్లో పార్టీ కోసం కుటుంబ సభ్యులను కూడా ఎదురుదాడి చేయడం వైఎస్ఆర్సిపి నాయకుల డిఎన్ఏలో ఉందని తీవ్రంగా విమర్శించారు. బెదిరింపులకు భయపడనని, విద్యార్థి నాయకుడిగా ఉండగా రౌడీలను ఎదుర్కొన్న అనుభవం తనదని చెప్పారు. వైసిపి పార్టీ నుంచి బయటకు వచ్చిన సమయంలో కూడా తాను, తన కుటుంబ సభ్యులు బెదిరింపులకు గురయ్యారని వివరించారు. బండికి కట్టి తీసుకుపోయి హత్య చేస్తా అని బెదిరింపులు వచ్చినప్పటికీ లెక్క చేయలేదు అన్నారు, కార్యకర్తల కోసం ఎంతటి ప్రమాదమైనా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. తనపై ఎన్ని వీడియోలు అయినా వైసీపీ సోషల్ మీడియాలో ఉంచినా, కార్యకర్తలు, ప్రజలు తనపై విశ్వాసంతో ఉన్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న చంద్రబాబును చూసి వైసీపీ నేతలు అసహనానికి గురవుతున్నారని వ్యాఖ్యానించారు. తనను చంపితే డబ్బు ఇస్తామన్న వారి ఎవరో పోలీసు శాఖ గుర్తించాలి అని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేసారు. మూడోసారి ఎమ్మెల్యేగా 14 నెలలు పూర్తయిందని, ఒక్క వైసీపీ కార్యకర్తను కూడా ఇబ్బంది పెట్టలేదని అన్నారు. తన అభిమానులు ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దని కోరారు. వైసీపీ హయాంలో తనకు ఉన్న గన్‌మెన్‌లను తొలగించడంపై స్పందిస్తూ, తన కార్యకర్తలు అండగా నిలిచారని, తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నానని తీసుకుంటానని తెలిపారు. 400 ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై కుట్ర జరుగుతుందని సోషల్ మీడియాలో, వార్త పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి నెల్లూరు రూరల్ టిడిపి నాయకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయనకు మద్దతు తెలిపారు.

## శ్రీధరన్నను టచ్ చేసే దమ్ము ఉందా

- ప్రజాసేవలో పరితపించే నేత ఎమ్మెల్యే శ్రీధరన్న
- రౌడీ షీటర్లచే హత్య చేయించాలన్న ప్లాన్ ఎవరిది
- 300 కోట్ల నిధులతో నెల్లూరు రూరల్ అభివృద్ధి
- టీడీపీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి



**నెల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త-వైద్యం** ఎమ్మెల్యేను అంతరం చేయాలన్న వైసీపీ శక్తుల దుర్మార్గ చర్యలు ఎట్టి పరిస్థితుల్లో ఫలించవని, ఇలాంటి కుట్ర హత్య రాజకీయాలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. నెల్లూరు 28వ డివిజన్ లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రూరల్ ఇన్‌ఛార్జీ కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పార్టీ పెద్దలు ఆదేశాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా పని చేస్తామని, కోటంరెడ్డి బ్రదర్స్ ఏదీ ఆదేశించినా శిరసా వహించి పని చేయడానికి ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటామని ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్‌రెడ్డి తెలియజేశారు.

## కోవూరు సబ్ రిజిస్ట్రార్‌గా పెంచలయ్య



**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** కోవూరు నూతన సబ్ రిజిస్ట్రార్‌గా నాయుడుపేట నుంచి పదోన్నతిపై వచ్చిన పెంచలయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. నాయుడుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై పెంచలయ్య కోవూరు సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు అభినందించి బాధ్యతగా విధులు నిర్వహించుకోవాలని సూచించారు.

## నవాబుపేట దళితవాడలో అనుమానాస్పద రీతిలో వివాహిత మృతి



**నవాబుపేట(రాపూరు),ఆగస్టు30ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిధిలోని నవాబుపేట దళితవాడకు చెందిన అంకుపల్లి మౌనిక(25),శనివారం మృతి చెందింది. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం పల్లంపేటకు చెందిన దాసరి క్రిష్ణయ్య, బుజ్జమ్మల కుమార్తె అయిన మౌనికను రాపూరు మండలం, నవాబుపేట హరిజనవాడకు చెందిన సాయి కుమార్‌కు ఇచ్చి 6 సంవత్సరాల క్రింత వివాహం అయ్యింది. ఈ క్రమంలో ఆమె మృతి చెందినట్లు మౌనిక అత్త, వారి కుటుంభసభ్యులు పల్లంపెటలోని వారి తల్లికి, సోదరునికి సమాచారం అందించారు. దీంతో రాపూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి చెందిన మౌనిక సోదరుడు తన సోదరిది అనుమానాస్పద మృతిగా రాపూరు పోలీసులకు ఫిర్యదు చేశారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యం. వెంకట రాజేష్ తెలిపారు.

## ఐఅండ్‌పీఆర్ విధుల సేవలకు ఫరీద్ బాబా సమాప్తి



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** జిల్లా పౌర సమాచార శాఖ కార్యాలయంలో తన విశిష్ట సేవలను అందించిన ఫోటోగ్రఫీతో తనదైన శైలితో గుర్తింప తెచ్చుకున్న ప్రస్తుత ఏవీఎస్ ఇందులో నిర్వహిస్తున్న ఫరీద్ బాబా, తన విధులకు సమాప్తి పలికారు. ఆఖరి రోజుగా తన కార్యాలయంలో సూపర్డెంట్ షేక్ ఖాదర్ మస్తాన్ ఫరీద్ బాబాకు, శాలువా కప్పి చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన పదవి విరమణ చేసుకున్నారు.

## 5 అజెండాలకు ఆమోదం : చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా

## కౌన్సిలర్లకు, కమీషనర్‌కి మధ్య వాగ్వివాదం



**బుచ్చి ఆగష్టు 30 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ అద్యక్షతన నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణ అభివృద్ధికి సంబందించి 5 అజెండాలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. పట్టణంలోని రోడ్లు,డ్రైన్లు మరియు వీధిలైట్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఒకనొక సమయంలో కమీషనర్ సమావేశ మందిరంలో నుండి వెళ్ళిపోవడంతో కొంత మేర కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది కౌన్సిలర్లకు కమీషనర్ బాలకృష్ణా విధానాలు నచ్చకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తొంది. గత కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి హాయంలో చేసిన పనులకు బిల్లులు కావాలంటు కౌన్సిలర్లు అడగడంతో కమీషనర్ ఎం బుక్‌లు ఉంటేనే చేస్తానంటు కోపంగా ఆఫీస్ రూంలోకి వెళ్ళిపోయారు. ఈ సంఘటనతో కౌన్సిలర్లు ఖంగుతిన్నారు. అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు ఎంపి వేమారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యుల సహకారంతో బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిఫల్ సిబ్బంది పాల్గోన్నారు.

## అనధికార భవన నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోము

## - మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 30,ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, తప్పనిసరిగా తొలగించి వేస్తామని మేయర్ స్రవంతిజయవర్ధన్ హెచ్చరించారు. స్థానిక ట్రంకు రోడ్డు లోని కనక మహల్ ప్రాంతంలో నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నూతనంగా నిర్మిస్తున్న అనధికార కట్టడాన్ని మేయర్ గుర్తించి, నిర్మాణ జరుగుతున్న ప్రాంతాన్ని అధికారులతో కలిసి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన అనుమతుల మేరకే నిర్మాణాలను చేపట్టాలని, అనుమతులను మించి అక్రమంగా చేపట్టే నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని హెచ్చరించారు. ప్లాన్ అప్రోవల్ ప్రొసీడింగ్ కాపీ తీసుకురావాలని మేయర్ కోరగా టౌన్ ప్లానింగ్ అధికారులు మోనం పాటించారని తెలిపారు. అనంతరం నిర్మాణం జరుగుతున్న భవన ప్రాంగణాన్ని పరిశీలించి అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని అధికారులను మేయర్ ఆదేశించారు. పేద ప్రజలు చిన్నపాటి గుడిసెలను నిర్మిస్తుంటే జెసిబి లతో రాత్రికి రాత్రి తొలగించే అధికారులకు పట్టణం నడిబొడ్డున చేపట్టిన ఇంతటి భారీ అక్రమ నిర్మాణం కనిపించలేదా అని మేయర్ ప్రశ్నించారు. నిర్మాణాన్ని పిల్లర్ల దశలోనే తొలగించకుండా ఎందుకు ఇంత సమయం తీసుకున్నారు అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ రఘునాథ్,వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలంటు నిరసన



**బుచ్చి ఆగష్టు 30 ప్రభాతవార్త :** ఇమామ్,మౌజర్లకు ఇస్తున్న గౌరవ వేతనాలను చెల్లించాలంటు అవాజ్ కమీటి సభ్యులు తహసిల్దారు కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణ సిపిఎం పార్టీ కార్యాలయం నుండి తహసిల్దారు కార్యాలయం వరకు శనివారం మండల అవాజ్ కమీటి సభ్యులు నినాదాలు చేస్తు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ మండల కార్యదర్శి ఎస్‌కె మునీర్ అహ్మద్ మాట్లాడుతు మసీదులలో పనిచేస్తు ప్రార్ధనలు చేసుకునే ఇమామ్,మౌజర్లకు గౌరవ వేతనం 7 వేల రూపాయాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరగా 9 నెలలు నుండి వారికి ఇచ్చే గౌర వేతానాన్ని నిలిపివేయడం బాధకరమన్నారు. ఇమామ్, మౌజర్లు వారికి ఇచ్చే గౌరవ వేతనంపైన ఆధారపడి పూట గడవక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం 7000 రూపాయాలు గౌరవ వేతనం ఇస్తామని హామి ఇచ్చి పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో ఆవాజ్ బుచ్చి మండల అద్యక్షులు ఎస్‌కె జక్రియ, ఎస్‌కె జానీ భాషా, జిల్లా ఉపాధ్యాక్షులు,ఆవాజ్ జిల్లా కమీటి సభ్యులు ఎస్‌కె పచాషా, ఎస్‌కె రియాజ్,ఎస్‌కె నజీర్,ఎస్‌కె మున్నాలు పాల్గోన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్ లో వెలసి ఉన్న శ్రీ కోదండ రామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా పాల్గొన్నారు.

## తెగచగర్లలో గుళికలు సేవించి గిరిజన యవకుడి మృతి

**తెగచర్ల(రాపూరు),ఆగష్టు30ప్రభాతవార్త :** మండలంలోని తెగచర్ల గ్రామంలో గుళికలు సేవించి గిరజనయువకుడు కందుకూరు సుబ్రహమణ్యం (20),శనివారం మృతి చెందినట్లు రాపూరు ఎస్ఐ వెంకటేశ్వర రావు తెలిపారు. మృతుడు తండ్రి పోలయ్య తెగచర్లలో ఒక తోటకు కాపలాదారునిగా వున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం మృతుడు తండ్రిని డబ్బులు అడగగా తండ్రి లేవని చెప్పడంతో మృతుడు గుళికలు సేవించాడన్నారు. దీంతో చికిత్స నిమిత్తం ఆయనను రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పోందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## కలెక్టరేట్‌లో కారుణ్య నియామకాలు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ హుస్సేన్ సాహెబ్ కారుణ్య నియామకాలు ఇద్దరికీ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. జి. దినేష్ బాబు, తండ్రి లేట్ జి సీనయ్య సాంఘిక సంక్షేమ శాఖ ఆఫీస్ సబార్డినేట్‌గా నియమించబడ్డారు మరియు ట్రెజరీ శాఖకు కేటాయించబడ్డారు మరోయు కె. సురేఖ వైఫ్ ఆఫ్ లేట్ కె. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్, ఏపిఎస్ఆర్‌టిసి స్వీపర్‌గా నియమించబడ్డారు. పోలీస్ శాఖకు కేటాయించబడ్డారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హుస్సేన్ సాహెబ్‌తో పాటు ఏవో విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే



**వరికుంటపాడు, ఆగస్టు30, ప్రభాతవార్త:** మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామిని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్,వరికుంటపాడు టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు జటిపి టిసి సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర,సొసైటి అధ్యక్ష్య డు గుర్రం గోపిలతో కలసి కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వర రావుతో కలసి శనివారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ మర్యా దలతో ఎంఎల్ఎకు స్వాగతం పలుకగ ఎంతో ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన శ్రీమాల్యాద్రి లక్ష్మీనరశిం హస్వామిని దర్శించుకొని ఆలయ విశిష్టతను అడిగితెలుసుకున్నారు. నడకమార్గంద్వార వెళ్ళి భక్తులతో మాట్లాడుతు ఆలయ పరిశరాలను పరిశీలిలించారు. మాలకొండయొక్క విశిష్టత శనివారంమాత్రమే ఆలయం లో దేవుని దర్శనం జరుగుతుందని అందుకు సంబందించిన విషయాలను ఆయన భక్తిపారవశ్యంతో అడిగి తెలుసుకు న్నారు. అనంతరం కందుకూరు సబ్‌కలెక్టర్ హిమవంశిని మర్యాదపూర్వకంగ కలసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజలసేవలో ఎల్లప్పుడు ముందుండాలని రెవెన్యూ పరమైన సమస్యలను త్వరితగ తిన పూర్తిచేయాలని కొరారు. ఈకార్యక్రమంలో వరికుంటపాడు మండల టిడిపి ప్రధనకార్యదర్శి పోలుబో యిన శ్రీకాంత్‌యాదవ్,వైస్ ఎంపిపి దేవనబోయిన మధు,తెలుగుయువత అద్యక్షుడు ముజ్జే లక్ష్మీనారాయణ, వరికుంటపాడు గ్రామకమిటి అద్యక్షుడు పొద మాధవరావు, యువనాయ కుడు ఆరెకొండ వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే లు ఇంటూరి, కాకర్ల



**కందుకూరు,ఆగస్టు 30, ప్రభాతవార్త :** కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం సాయంత్రం కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఉదయ గిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సబ్ కలెక్టర్ దామెర హిమ వంశి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గం లోని పలు సమస్యలపై ఎమ్మెల్యేలు సబ్ కలెక్టర్ తో చర్చించారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి



**కావలి, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి. నూతనంగా ఏర్పాటైన నూతన కార్యవర్గం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని, గతం కంటే మిన్నగా రైతులకు సేవలు చేయాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలియజేశారు. కావలి మధురపాడు లోనీ ఏఎంసీ మార్కెట్ యార్డులో శనివారం మద్దూరుపాడు పిఏ సి యస్, కావలి ఏఎంసి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ గా పోతుగంటి అలేఖ్య 13 మంది డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం చేశారు. మద్దూరుపాడు ప్రాథమిక వ్యవసాయ సహాయక సంఘం చైర్మన్ గా గుంటూరు మల్లికార్జున ఇద్దరు డైరెక్టర్లు తో ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే సమక్షంలో చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్లు, డైరెక్టర్లను ఎమ్మెల్యే కృష్ణారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతాంగం కోసం గిట్టుబాటు ధర లేనప్పుడు, వారికి ధైర్యం కల్పించాలని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కోరారు. 1964 మార్కెటింగ్ చట్టం ప్రకారం ప్రతి నియోజకవర్గంలో ఏఎంసీని ఏర్పాటు చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేంత వరకు ఆరు నెలల పాటు ఉచితంగా గోడౌన్లను ఇస్తారు. ఆరు నెలలు దాటిన తర్వాత 20 పైసల వడ్డీతో ఇంకా కొంతకాలం కూడా గోడౌన్లలో ఉంచుకునే అవకాశం కల్పిస్తారు. పంటల రూపేణా కొంత సెస్‌ను వసూలు చేసి, ఆ మొత్తాన్ని రైతాంగం కోసం ఖర్చు చేస్తారు. గోడౌన్స్ నిర్మాణం, పశువులకు టీకాలు వేయించడం, రైతులను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఏ పంటలు వేస్తే అనుకూలంగా ఉంటుందో సెమినార్ల ద్వారా తెలియజేస్తారు. కావలి ఏఎంసీలో భూసార పరీక్షలు చేయించుకోవడానికి ఒక విభాగం ఉందని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తెలిపారు. కావలి నియోజకవర్గంలో భూసార పరీక్షల ద్వారా రైతులకు తగిన సూచనలు ఇవ్వడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందవచ్చని సూచించారు. మద్దూరుపాడు సొసైటీ ద్వారా వచ్చే సెస్‌లో 20 శాతం కావలి ఏఎంసీ ద్వారా ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. కావలి మార్కెటింగ్ యార్డ్‌లో ఇప్పటికే రూ. 16 కోట్లు ఉన్నాయి. కొత్త గోడౌన్ల నిర్మాణానికి నివేదికలు ప్రారంభమయ్యాయి. అలేఖ్య మున్సిపాలిటీ నడిపిన అనుభవం ఉంది కాబట్టి ఆమెను చంద్రబాబు నాయుడు , లోకేష్ సూచించారు. కొత్త గోడౌన్ల నిర్మాణానికి కావలితో పాటు, బోగోలు, అల్లూరు మండలాల్లో కూడా నివేదికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కోరారు. అతి తొందరలో ఇక్కడ నీటిని టెస్ట్ చేసే కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మద్దూరుపాడు సహకార సొసైటీ ద్వారా రైతన్నకు ఉపయోగపడే పనులు చేస్తారని, వారికి సేవలు అందిస్తారని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తెలిపారు. అలేఖ్య ఆధ్వర్యంలో కావలి మార్కెటింగ్ అభివృద్ధి చెందుతుందని, ఆమె కష్టపడతారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, అధికారులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## వైభవంగా అన్నదానం



**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని పంచా యతీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వినా యకవిగ్రహానికి శనివారం సాంప్రదా యబద్దంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్ర మాలను రుత్వికులు శ్రీకాంతా చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భ ంగా వినాయక విగ్రహానికి విద్యుద్దీ పాలు, పూలతో అత్యంత వైభవంగా అలంకరించా రు. భారీస్థాయిలో అన్నదానం కార్యక్ర మాన్ని నిర్వహించారు. . పంచాయతీ సెంటం యూత్ సభ్యులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లోకల్ బాయ్స్ విఐపి యూత్ అన్నదానం



**కావలి, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కావలి వాయునందన ప్రెస్ వీధిలోని చిలక వారి వీధి మొదట్లో లోకల్ బాయ్స్ విఐపి యూత్ ఆధ్వర్యంలో గత 11 సంవత్సరములుగా గణేష్ ఉత్సవములు ఎంతో ఘనంగా వైభవంగా నిర్వహించడం జరుగు తుంది. ఈ సంవత్సరము గణనాథుని నీ చాక్లెట్లతో అలంకరించడం జరిగినది. లేస్ ప్యాకెట్లతో సుందరంగా మండపం అలంకరణ చేయడం జరిగింది. గత 11 సంవత్సరాల నుంచి గణనాథుని వర్ధ అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుంది ఈ సంవత్సరం కూడా 600 మందికి అన్నసంతర్పణ జరిగింది ప్రజలు, భక్తులు అత్యధికంగా అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న టిడిపి కావలి పట్టణ మూడవ క్లస్టర్ ఇంచార్జ్ అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కమిటీ సభ్యులు. కూరపాటు సాయికుమార్,అన్నం మదన్ సాయి, అన్యంమహర్షి ,అన్యం సుమంత్,మెంటా వెంకట సత్యనారాయణ,మెంటా భరత్,రాగాల మురళి,పట్నం శివ,పిల్లి సాయి,మాకాని అరవిందు,వారి మిత్రబృందం ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

## మాలకొండస్వామిని దర్శించిన ఇద్దరు ఎమ్మెల్యేలు



**వలేటివారిపాలెం ప్రభాతవార్త,ఆగస్టు30:** మండలంలోని సుప్రసిద్ధ శ్రీ మాల్యాద్రిలక్ష్మీనరసింహస్వామివారిని శనివారం కందుకూరు, ఉదయగిరి ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్‌లు దర్శించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారులు గౌరీ, లక్ష్మినరసింహాచార్యులు వీరిచే స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర భంగా ఆలయ అధికారులు ఆలయ విశిష్టతను ప్రజాప్రతినిధులకు వివరిం చారు. అనంతరం కందుకూరు పట్టణానికి చెందిన యాక్సిక్ బ్యాంకు యాజమాన్యం ఆలయానికి బహుకరించిన కంప్యూటర్లును ఎమ్మెల్యేల చేతులమీదుగా ఆలయ అధికారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈవో చంద్రశేఖర్, మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం,ఇతర నేతలు కాకుమాని హర్షకుమార్, ఆలయ అధికారులు కోన ప్రసాద్, మోహనరావు తదితరులు ఉన్నారు.

## ఎల్.ఆర్.ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**– డిటిసిపి విద్యుల్లత, కమిషనర్ వై.ఓ నందన్**



**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 30, ప్రభాతవార్త :** లేఅవుట్ రెగ్యుల రైజేషన్ స్కీం పథకాన్ని సద్విని యోగం చేసుకొని అనధికార లేఔట్లలో ఉన్న ప్లాట్ లకు అధికారం కల్పించుకోవాలని డిటిసిపి విద్యు ల్లత, కమిషనర్ వై.ఓ నందన్ లు సూచించారు. ఎల్ఆర్ఎస్ పథకం పై నోటీసులు అందుకున్న నేతాజీ నగర్ కు చెందిన మాలపాటి మాధవి, బి.వి నగర్ కు చెందిన గ్రంధి చంద్రశేఖర్ లకు బిల్డింగ్ పర్మిట్ ఆర్డర్ కాపీలను డిటిసిపి, కమిషనర్లు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అనుమతులు పొందిన భవనాల యజమానులు డిటిసిపి, కమిషనర్లకు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేని లే అవుట్లలోని తమ ప్లాట్లకు ఎల్.ఆర్.ఎస్ పథకం ద్వారా ప్రభుత్వానికి అపరాధ రుసుమును చెల్లించి అధికారిక యాజమాన్యాన్ని పొందామని తెలియజేశారు. నూతన భవన యాజమాన్య హక్కుతో బ్యాంకుల ద్వారా రుణాలు, రిజిస్ట్రేషన్ తదితర అవకాశాలను పొందామని వారు తెలిపారు. ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా తమలాంటి మరి ఎంతోమంది భవన యాజమాన్యం హక్కులను పొందగలిగే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## టీబీ లణాలు ఉన్న వారిని ప్రభుత్వ వైద్యశాలలకు రెఫర్ చేయండి




**నెల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త –వైద్యం :** ప్రైవేటు వైద్యశాలకు జ్వరం, దగ్గు బరువు తగ్గిపో వడం వంటి లక్షణాలతో వైద్యులను సంప్రదిస్తే వారిని పరీక్షించి పాజిటివ్ తేలితే టీబీ నిర్ధారణగా గుర్తించి ప్రభుత్వ వైద్యశాల లకు రెఫరల్ చేయాలని లెప్రసి ఎయిడ్స్, టీబీ నివారణాధికారి ఎస్‌కే ఖాదర్‌వల్లి కోరారు. శనివారం నెల్లూరులోని బీవీ నగర్ శారద హాస్పిటల్ ను నేషనల్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రాంలో భాగంగా ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఖాదర్ వల్లి మా ట్లాడుతూ టీబీ నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం, వ్యాధి నివారణ కోసం ఆరు నెలల పాటుచితంగా మందులు అందజే స్తుందని వివరిం చారు. ప్రైవేటు హాస్పిటల్ వైద్యులు టీబీ నివారణకు కృషి చేయాలని కోరారు. అంతే కాకుండా ఇంటెన్సీ ఫైట్ టీబీ కార్యక్రమాన్ని కూడా జిల్లాలో ప్రారంభించినట్లు అందరూ ప్రైవేటు డాక్టర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా పబ్లిక్ ప్రైవేటు లిమిటెడ్ మిక్స్ కోఆర్డినేటర్ పి.హరీష్, భవ్య కోఆర్డినేటర్ తులసిరామ్, ఫీల్డ్ కోఆర్డినేటర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి హుండి లెక్కింపు



**బుచ్చి ఆగష్టు 30 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవ స్దానం నందు శనివారం హుండి లెక్కిం పు కార్యక్రమం దేవాదాయ ధర్మా దాయ శాఖ అధికారులు, దేవస్దాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వ హణా ధికారి సమీక్షంలో హుండిలు తెరచి లెక్కి ంచారు. 27.5.2025 నుండి 30.08. 25 వరకు 95 రోజులకు గాను శ్రీవార్ల ప్రధాన ఆలయ హుండిల ద్వారా ఆదాయం 50,34,039, యూ ఎస్ డాలర్స్ 5, ధాయిల్యాండ్ బాత్ 120,ఉక్రియినియన్ హ్రివ్నియా 150, సింగపూర్ డాలర్ 5, కెనడియాన్ డాలర్ 15,యూఏఈదిరామ్స్ 15, సౌదీరియా ల్స్5, బంగారు వస్తువులు 64 గ్రాములు వెండి, వస్తువులు 340 గ్రాములు అన్నప్రసాద హుండి ద్వారా 2,95,636 వరదరాజస్వామి దేవస్దానం హుండి నుండి 15 వేల 231 రూపాయాలు భక్తులకు శ్రీవార్ల హుండి ద్వారా సమర్పించారు. ఈకార్యక్రమంలో కోవూరు జనార్దన్‌రెడ్డి, జిల్లా దేవాదాయశాఖ అధికారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బి నాగమల్లేశ్వర రాజు, ఆలయ ఇఒ సహాయ కమీషనర్ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి , ఇనస్పెక్టర్ దేవాదాయశాఖ కోవూరు, స్దానిక ఏపిజిబి బ్యాంకు అధికారులు, ఆలయ సిబ్బంది,ఎస్ సుబ్బరాయుడు, ఆద్వర్యంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రిడైర్ట్ ఉద్యోగులు,జొన్నవాడ గ్రామ రెవిన్యూ అధికారి జె ప్రణయ్ ,ఇ మురళీకృష్ణ,హెడ్ కానిస్టేబుల్ మురళీ, తదితరులు పాల్గోన్నారు.

## 47వ డివిజన్ నగరత్సవంలో పాల్గొన్న విబిఆర్



**నెల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త –వైద్యం :** వినాయక చవితి పర్వదిన ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి 47వ డివిజన్ పరిధిలో కాపు వీధిలో జరిగిన విగ్నేశ్వరుని నగరోత్సవం లో నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సకల శుభాలు కలుగజేసే విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాం క్షి ంచారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మహే ష్ తెలుగుదేశం ముఖ్య నాయకులు ఆనం రంగమ యూర్ రెడ్డి,పుట్ట అజయ్, హరి, రాజేష్, యూత్ లీడర్లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి






**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు ఉచిత మెగా వైద్య శిబిరం నెల్లూరు మెడికవర్ ఆస్పత్రి వారి సహకారంతో ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ పి. మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవిన శైలి పోషక విలువలతో కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా గుండె వ్యాధులను నివారించవచ్చన్నారు. అంకాలజిస్ట్ డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ప్రాణాంతమైన వ్యాధి కాదని, ఈ వ్యాధి చికిత్సలో అనేక ఆధునిక విధానాలు ఉన్నాయన్నారు. ప్రారంభంలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే నయం చేయవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బరావు మాట్లాడుతూ తమ కళాశాల కార్పొరేట్ సామాజిక సేవలో భాగంగా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఈ మెగా వైద్య శిబిరంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు అధ్యాపకులకు బీపీ, షుగర్, క్యాన్సర్, తదితర వ్యాధులపై ఉచిత పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డాక్టర్ టి. రవికుమార్, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కన్వీనర్ డాక్టర్ విజయ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మురళీకృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గుడ్లూరు(కందుకూరు)ఆగస్టు30,ప్రభాతవార్త:** గుడ్లూరు మండలం, చేవూరు గ్రామంలోని రామ దూత స్వామి ఆశ్రమ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ 10వ సబ్ జూనియర్ బాల, బాలికల మరియు 11వ సీనియర్ స్త్రీ, పురుషుల అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను శుక్రవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ – క్రీడల పట్ల కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో నిబద్ధత పనిచేస్తుందని తెలిపారు. అంతర్ జిల్లాల క్రీడా పోటీల నిర్వహణ అభినం దనీయమని, క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని, గెలుపు–ఓటములను సమానంగా స్వీకరించాలనీ,చదువుతో పాటు క్రీడలు కూడా జీవితంలో కీలకమని గుర్తుచేశారు. క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ సురేష్ , హనుమంతరావు చౌదరి, గుడ్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పొట్టేళ్ల మురళి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కావలి మండల టిచర్ల కాంప్లెక్స్ సమావేశము



**కావలి, ఆగస్టు30, ప్రభాతవార్త:** కావలి వెంగళరావు నగర్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ హైస్కూలు నందు. కావలి మండల విద్యాశాఖ అధికారి.1,బండి గోవిందయ్య, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఎస్.జి.టి లు మరియు ఎస్.ఏ లు వేరు వేరు కూర్చుని లాంగ్ ఆబ్సెంట్ నియంత్రణ మరియు విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చివారి యొక్క విద్య ప్రమాణాలను మెరుగు పరచుట జరిగింది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు వారి యొక్క సబ్జెక్టు నందు వారికి ఇచ్చినటువంటి హ్యాండ్ బుక్ నందు మోడల్ లెసన్ ప్లాన్ మీద ఆన్లైన్ శిక్షణ ఇవ్వడం జరిగింది మరియు శీలీద పబ్లిక్ ఎగ్జామినేషన్ సబ్జెక్టు పరంగా బ్లూ ప్రింట్ మీద ఆన్లైన్ శిక్షణ ఇవ్వడం జరిగింది అసెస్మెంట్ బుక్లెట్ ను పూర్తి చేయు విధానము మీద ఆన్లైన్ శిక్షణ ఇవ్వడం జరిగింది.సంబంధిత అంశాలను సమగ్రంగా తెలుసుకోవడం మరియు చర్చిం చడం జరిగినది.

## ఏఎంసి డైరెక్టర్ గా సుధీర్ బాబు



**బిట్రగుంట ఆగస్టు 30 ప్రభాతవార్త:**కావలి వ్యవసాయశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గా మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎల్. సుధీర్ బాబు నియమితులు అయి శనివారం ప్రమాణస్వీకారం చేయడం పట్ల అయన అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనకు తన సేవలు గుర్తించి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి,ఎంఎల్సి బీద రవిచంద్ర కు డివిజన్, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు రెండు గంటల పాటు విద్యుత్ కోత



**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** కోవూరులోని 33/11 కేవీ పాత సబ్‌స్టేషన్ నుంచి కోవూరు పట్టణానికి నూతన 11 కేవీ ఫీడర్‌ను ఆదివారం ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ఉదయం 10 నుంచి 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండల పరిధిలోని పెద్ద పడుగుపాడు, గంగవరం, పాటూరు, పోతిరెడ్డిపాలెం, కోవూరు పట్టణం, నేతాజీనగర్ కోనమ్మతోట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు అత్యవసర పనుల నిమిత్తం సహకరించాలని ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు.

## నేతాజి నగర్‌లో వైభవంగా గణనాధుని వేడుకలు

## అన్నదానంలో పాల్గొన్న తహసిల్దారు,సి.ఐ



**బుచ్చి ఆగస్టు 30 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలోని 3 వవార్డు నేతాజి నగర్ ( కృష్ణా దియేటర్ ) పక్కన 4 వ వీధి నందు విఘ్నేశ్వర ఉత్సవ కమీటి ఆద్వర్యంలో వినాయక చవితి ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బుచ్చిరెడ్డిపాళెం మండల తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, బుచ్చిరె డ్డిపాళెం సిఐ పి .శ్రీనివాసులరెడ్డి హాజరైయ్యారు. స్వామి వారిని దర్శించుకొని అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమీటి సభ్యులు గంజం పెంచల ప్రసాద్ మాట్లాడుతు లోకమాన్య బాలగంగాదర్ తిలక్ హిందూ ఐక్యతే లక్ష్యంగా ప్రారంభించిన ఈ వినాయక చవితి వేడుకలు ఉరూర వాడవాడలా ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. 22 సంవత్సరాల నుండి కృష్ణా దియేటర్ పక్కన నేతాజి నగర్‌లో వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దాతల సహకారం మరువలేనిదని అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపినాయకులు గండి రఘురామయ్య, రూరల్ అధ్యక్షులు సిద్దన మనోహర్‌రెడ్డి, మహిమలూరు సతీష్, షేక్.ఖాసిం మరియు ఉత్సవ కమీటి సభ్యులు అల్లూరు శ్రీనివాసులు, గెరిక బాబు, అల్లూరు ప్రశాంత్, కర్నాటి వెంకటరమణబాబు, గెరిక సంతోష్‌కుమార్, గంజం పెంచల చరణ్, అల్లం రూపేష్, కాకాణి వరుణ్ తేజా, పొన్నెగంటి పండు, మహిళలు, భక్తులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## అమిత్‌షా తల నరకమన్న తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రీని

## అరెస్టు చేయాలి :బీజేపీ నేత మిడతల రమేష్

**నెల్లూరు అగ్రికల్చర్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** బంగ్లాదేశ్ నుండి చొరబాటులను అడ్డుకోవడంలో విఫలమైన అమిత్‌షా తల నరకాలని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా చేసిన వ్యాఖ్యలను, బీజేపీ నేత మిడతల రమేష్ ఖండించారు. తృణమూల్ ఎంపీ వ్యాఖ్యలు క్షమించరానివన్నారు. తృణమూల్ ఎంపీ మొయిత్రా పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని బీజేపీ నేత మిడతల రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ సరిహద్దు నుంచే భారత్‌లోకి బంగ్లా దేశీయులు ప్రవేశిస్తున్నారని బంగ్లా రోహింగ్యాలను సాదరంగా భారత్‌లోకి ఆహ్వానించి దేశంలో అన్ని రాష్ట్రాలకు వెళ్లే సదుపాయం బెంగాల్ నుంచే జరుగుతుందని వివరించారు. బలమైన ఓటు బ్యాంకు నిర్మాణం కోసం తృణమూల్ కాంగ్రెస్ అక్రమ చొరబాటు దారులకు ఓటు కల్పించి తమ పార్టీ కార్యకర్తలుగా వినియోగించుకుంటుందని దుయ్యబట్టారు. మొయిత్రా చేసిన వ్యాఖ్యలు క్షేమించరానివని, ఆమెను అరెస్టు చేయాలని బీజేపీ నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు.

## సోమశిల నీటిమట్టం

**అనంతసాగరం, ఆగస్టు 30, ప్రభాతవార్త :** సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 21078 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో60.716టిఎంసిల నీరు నిల్వఉంది.ఎస్ఎఫ్‌సికి 250, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు 1000,కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.120 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలి



**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంలో రైతులు అనేక కష్టాలు పడుతున్నారని, అర్హత కలిగిన వారందరికీ అన్నదాత సుఖీభవ నిధులు వారి వారి ఖాతాలో జమ కాలేదని వైసీపీ సీనియర్ నేతలు పేర్కొన్నారు. కోవూరులోని కొతూరులో ఉన్న కాటంరెడ్డి దినేష్‌రెడ్డి కార్యాలయ ప్రాంగణంలో శనివారం కోవూరు వైసీపీ సమన్వయ కమిటీ ముఖ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కోతలు ప్రారంభం అవుతున్నా ఇంతవరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదన్నారు. ఈ కారణంగా రైతులు తాము పండించిన ధాన్యాన్ని అయినకాడికి అమ్ముకునే పరిస్థితి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సెప్టెంబర్ 2వ తేదీ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్థంతి సందర్భంగా చేపట్టనున్న కార్యక్రమాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డిని రాష్ట్ర వలంటీర్ కార్యదర్శిగా పార్టీ అధ్యక్షుడు నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ యాక్టివ్ కార్యదర్శి సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, సీనియర్ పార్టీ నాయకులు వసంత్‌కుమార్‌రెడ్డి, మీరారెడ్డి, ఆదిపరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, వెంకటరమణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, న్యాయవాది చెంచురెడ్డి, కోఆప్షన్ సభ్యులు జుబేర్ బాషా, తదితరులు ఉన్నారు.

## పూర్తి అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దాలి




**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** కోవూరు మండలాన్ని పూర్తి అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేల అక్షర వలంటీర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా అక్షర వలంటీర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలో మొత్తం 3500 మంది నిరక్షరాస్యులు ఉన్నారని గుర్తించడం జరిగిందని, ఇందుకు 250 మంది అక్షర వలంటీర్లును గుర్తించడం జరిగిందన్నారు. ఒక్కొక్క వలంటీర్ 10 నుంచి 15 మందిని నిరక్షరాస్యులను ఎంపిక చేసుకుని సాయంత్రం వేళల్లో ఒక గంట పాటు వారికి చదవడం, రాయడంపై అవగాహన కల్పించాలన్నారు. ముందుగా అక్షర వలంటీర్ యాప్‌లో తమ పేరు నమోదు చేసుకుని ఎంపిక చేసిన నిరక్షరాస్యులను 10 నుంచి 15 మందిని యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ శిక్షణా తరగతులు మూడు నెలల పాటు ప్రభుత్వ భవనాలైన అంగన్‌వాడీ కేంద్రాలు. పాఠశాలలు, కమ్యూనిటీ హాల్ ప్రాంతాల్లో జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో రహీమ్ అక్షర వాలంటీర్లకు పలు సూచనలు చేశారు.

## తెలుగు భాష విశిష్టతపై అవగాహన పెంచుకోవాలి



**కావలి, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సమాజంలో తెలుగు భాష విశిష్టతపై అవగాహన పెంచుకొని మాతృభాష ను అభిమానించాలని లోక్ అదాలత్ సభ్యులు మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. పట్టణం గుర్రం వారి వీధిలోని నారాయణ పాఠశాల ఆవరణలో శనివారం తెలుగు భాష విశిష్టతపై అవగాహన కార్యక్రమాన్ని నారాయణ పాఠశాల ఏజీఎం భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేయడం జరిగింది అనంతరం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ తెలుగును పాలనా భాషగా పటిష్టంగా అమలు చేసి ప్రభుత్వ అన్ని శాఖల్లోనూ, ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే అమలు చేయాలని కోరారు. ఏజీఎం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తెలుగు భాష సంస్కృతులను పరిరక్షించి తెలుగు ను సుసంపన్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తెలుగు భాష గొప్పదనం పై జరిగిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేష్,తెలుగు ఉపాధ్యాయులు తెలుగు జ్ఞానపీఠం అధ్యక్షులు జిల్లా శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఉన్నత పాఠశాలకు బీరువా వితరణ




**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన టి. శ్రీనివాసులు తన సతీమణి సుజాతమ్మ జ్ఞాపకార్థం 10 వేలు విలువ చేసే బీరువాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనత్‌కుమార్‌కు అందజేశారు. అదేవిధంగా ఈ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన ఆవుల కస్తూరయ్యకు 3 వేలు, వై. సిరికి 2 వేలు, ఏ. శ్రీజకు వెయ్యి రూపాయలను శ్రీనివాసులు తన సతీమణి జ్ఞాపకార్థం ఈ నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులును ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## కాకాణిని కలిసిన సీతారామపురం నేత



**సీతారామపురం ఆగష్టు 30 ప్రభాతవార్త :** మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ ముద్దు కృష్ణమరాజు శనివారం నెల్లూరులోని కాకాణి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు రాజకీయ అంశాలపై మాట్లాడుకున్నారు . ఈ సందర్బంగా ముద్దు కృష్ణమరాజు మాట్లాడుతు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కూటమి ప్రభుత్వం పెట్టిన అన్ని అక్రమ కేసులపై బెయిల్ రావడం సంతోషంగా ఉందని త్వరలోనే కడిగిన ముత్యంలా అన్ని కేసులు కొట్టి వేయబడతాయని న్యాయస్దానంపై తమకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి విసిరిన సవాళ్ళను స్వీకరిస్తు కావలి పర్యటనకు సిద్దమైన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ,ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను హౌస్ అరెస్టులు చేయడం దారుణమని , కూటమి ప్రభుత్వ నాయకులు పిరికి పందలలాగా వ్యవహారిస్తు సవాళ్ళను విసరడమే కాని సవాళ్ళను స్వీకరించే దమ్ము కూటమి నాయకులకు లేదన్నారు. ఈకార్యక్రమంలో పామూరు మండల యూత్ జనరల్ సెక్రటరీ ,ఇ .వినోద్‌రెడ్డి, సీతారామపురం వైసిపి సోషల్ మీడియా ప్రతినిది కప్పా పృద్వీ, తదితరులు పాల్గోన్నారు.

## ఇమామ్, మౌజన్లకు జీతాలు వెంటనే ఇవ్వాలి



**అనంతసాగరం, ఆగస్టు 30, ప్రభాతవార్త :** మసీదుల ఇమామ్, మౌజన్‌లకు 9నెలల నుండి జీతాలు ఇవ్వలేదని వారికి వెంటనే జీతాలు ఇవ్వా లంటూ ఆత్మకూరు పట్టణ మసీదు ఇమామ్, మౌజన్‌లతో కలిసి ఆవాజ్‌కమిటీ జిల్లా నాయ కులు యస్దాని, పట్టణ ఆవాజ్‌కమిటీ సభ్యులు ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావనికి శనివారం వినతిపత్రం అందజేశారు. వెంటనే వారి వేతనాలను విడుదల చేయాలని, వారి గౌరవవేతనం పెంచాలని ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నినాదాలు చేశారు. తమ సమస్యను ఆర్‌డిఒకు వివరించారు. తమ సమస్యను ప్రభుత్వానికి నివేదిస్తానని ఆర్‌డిఒ హామీ ఇచ్చారు.ఆవాజ్ కమిటీ సభ్యులు సల్మాన్, ఖాజార హమతుల్లా, ఆషికిన్, ఫారూక్, ఆదిల్, నసీర్ , హర్షద్, ఆత్మకూరు ప్రాంత మసీదుల ఇమామ్,మౌజన్లు పాల్గొన్నారు.

## పౌరహక్కులపై అవగాహన



**వింజమూరు,ఆగష్టు30,ప్రభాతవార్త :** వింజమూ రులోని జై భీమ్ నగర్ కాలనీలో శనివారం సాయ ంత్రం పౌర మక్కులపై అవగాహన కార్యక్రమాన్ని డిప్యూటీ తహసీల్దార్ ఓబయ్య అధ్యక్షతన నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ చట్టాల ద్వారా పౌరులకు కలిగే హక్కుల ను వివరించారు. సమానత్వపు హక్కు స్వతంత్రపు హక్కు మత స్వేచ్ఛ హక్కు సాంస్కృతిక విద్యాహక్కులు తదితర వాటిపై వివరించారు. కాలనీలోనే పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు గ్రామంలో తాగునీరు డ్రైనేజీ సమస్యలతో పాటు స్మశాన స్థలం కావాలని ఇతర సమస్యలను డిప్యూటీ తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో తిరుపతిరావు, కాలనీ వాసులు ఉన్నారు.

## సమాజాభివృద్ధిలో చదువే కీలకం



**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో శనివారం అనపల్లి బలరామిరెడ్డి కుమారుడు అనపల్లి వెంకట కృష్ణారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్థం ఇటీవల 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సాహక నగదు, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పి. చెంచురెడ్డి మాట్లాడుతూ గత దశాబ్దాలకు పైగా బలరామిరెడ్డి తమ కుమారుడి జ్ఞాపకార్థం ప్రోత్సాహం నగదు బహుమతులను పదవ తరగతి విద్యార్థులకు అందజేస్తూనే ఉన్నారన్నారు. ఇటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాల చుట్టూ పూలమొక్కలు వేసేలా బలరామిరెడ్డి చొరవ తీసుకోవడం ఆయన మంచి తనానికి నిదర్శనమన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజం అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలంటే చదువు ఒక్కటే కీలకమని , ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రధానోపాధ్యాయులు సనత్‌కుమార్ మాట్లాడుతూ బలరామిరెడ్డి చేస్తున్న ఇటువంటి సామాజిక సేవ ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. గత సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగించడం శుభపరిణామం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సైకాలజిస్ట్ కోదండరామయ్యలు పలు సూచనలు చేశారు.

**– ప్రతిభకు ప్రోత్సాహం** ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో పాఠశాలలో ప్రథమ మార్కులు సాధించిన ఆవుల కస్తూరయ్య(544) 5 వేల రూపాయలు, వై. సిరి(523) 3 వేల రూపాయలు, అన్నం శ్రీజ(518) 2 వేల రూపాయలను అనపల్లి వెంకటకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం మెమెంటోతో సహా ప్రోత్సాహక నిధులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## సమర్థునికే ఏఎంసీ ఛైర్మన్ పదవి ఇవ్వాలి



**వింజమూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త :** ఉదయగిరి ఏఎంసీ ఛైర్మన్ పదవిని భారతీయ జనతా పార్టీలో సమర్థవంతమైన వారినే ఎంపిక చేయాలని బీజేపీ ఉదయగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు మూలే బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం వింజమూరులో ఉదయగిరి నియోజకవర్గం స్థాయిలో సమావేశాన్ని వింజమూరులోని ఒక ప్రైవేటు ఫంక్షన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా భారతీయ జనతా పార్టీలో లుకలుకలు ఏర్పడ్డాయని ప్రచారం జరుగుతుందని అది ఏ మాత్రం వాస్తవం కాదన్నారు. నియోజకవర్గంలో అప్పట్లో ముప్పవరపు వెంకయ్య నాయుడు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి చరిత్ర ఉందన్నారు. జాతీయ అధ్యక్షులుగా ఉప రాష్ట్రపతిగా చేసిన మొదటి వ్యక్తి అన్నారు. అలాంటి పార్టీలో నియోజకవర్గంలోని సీనియర్ నాయకుల అభిప్రాయాన్ని ఏ మాత్రం పరిగణలోకి తీసుకోకుండా జిల్లా, రాష్ట్ర అధిష్టానం ఏఎంసీ పదవిని వేరొకరికి కట్టపెట్టాలని చూడడం దారుణమన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వారిని పక్కన పెట్టడం ఆలోచించదగ్గ విషయమని తెలిపారు. ఎంతో మంది పదవులు లేకుండానే బీజేపీ బలోపేతం కోసం కృషి చేసిన విషయాన్ని జిల్లా నాయకత్వం మరచిందన్నారు. ఎవరైతే పార్టీ బలోపేతానికి కృషి చేస్తారో వారికి ఇచ్చినట్లయితే ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకట రంగారావు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే వారు ఏ ఒక్కరూ కూడా ధనవంతులు కాదని అందరూ నిరుపేదలేనని దేశం పట్ల అభిమానంతో దేశభక్తితో కార్యకర్తలు పని చేస్తారన్నారు. అలాంటి పార్టీలో ఇతర పార్టీల సంస్కృతి బీజేపీలో ఉండడం దారుణమన్నారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా కీర్తి ప్రతిష్టలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెలుగెత్తి చాటారన్నారు. బీజేపీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పని చేస్తారే తప్ప స్వార్థమైన భావాలకు పూనుకోరని తెలిపారు. కూటమి ప్రభుత్వ గెలుపు కోసం అహర్నిశలు పని చేసినటువంటి వారిని మరచి ఎలాంటి పరిచయం లేని వ్యక్తులను అందలం ఎక్కించాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు చూడడం బాధాకర విషయం అన్నారు. కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలోని కొన్ని నామినేటెడ్ పోస్టులను బీజేపీకి ప్రకటించింది అన్నారు. కానీ ఆ నామినేటెడ్ పోస్టుల భర్తీకి ఆయా నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు కార్యకర్తలతో మమేకమై ఎంపిక చేయాలి తప్ప ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకూడదు అన్నారు. సమర్థుడైన వ్యక్తికి నామినేటెడ్ పదవి వచ్చినట్లయితే పార్టీ బలోపేతానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పార్టీ పదవితో గ్రామాలు మండలాలలో పర్యటిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు దగ్గరవుతూ రానున్న ఎన్నికల్లో బీజేపీ కీలకం అవుతుందన్నారు. ఏఎంసీ పదవికి 11 మంది ఆశావాహులు సీనియర్ నాయకులు దరఖాస్తు చేసుకున్నారని, జిల్లా రాష్ట్ర పార్టీ నాయకత్వం పరిశీలించకుండా వేరే వ్యక్తులకు ఇవ్వడం పార్టీకి నష్టం అవుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా, రాష్ట్ర అధిష్టానం పునరాలోచించి నియోజకవర్గంలోని బీజేపీ నేతలను సమావేశపరిచి అందరి అభిప్రాయం మేరకు ఏఎంసీ ఛైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు పులిచెర్ల వెంకట నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు నందనవనం ప్రభాకరరావు, ఆవుల రోశయ్య, లెక్కల వెంగళరెడ్డి, మాలేపాటి మల్లిఖార్జున, వెంకట స్వామినాయుడు, దేగ మధు యాదవన, దినేష్ మెంటా రమేష్, ప్రసాద్, ఎనిమిది మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కళ్యాణి. కాకాణి పూజితలకు మహిళా నేతలు ఘన సత్కారం



**నెల్లూరు రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** నెల్లూరు వైఎస్ఆర్సిపి నగర్ నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా నేతలు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, కాకాణి పూజితని సత్క రించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మహిళా నేతలను కళ్యాణికి పరిచయం చేశారు. మహిళా నేతలతో కళ్యాణి భేటీ అయ్యారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి కళ్యాణితో మహిళా నేతలు చర్చించారు.

## కావలి ఏఎంసి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన పోతుగంటి అలేఖ్య



**కావలి, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కావలి ఏఎంసీ చైర్మన్ గా మాజీ ఏఎంసి చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ గ్రంధి యానాద్ శెట్టి కుమార్తె అలేఖ్య, వైస్ చైర్మన్ చంచం గారి శ్రీనివాసులు మరియు డైరెక్టర్లుగా తుమ్మల రమణమ్మ, కొప్పోలు లక్ష్మి, లేళ్లపల్లి సుధీర్, మొగిలి విజయ్ కుమార్, ఈడిముక్కల మురళి పవన్ కుమార్, సురే జయ శ్రీ, దద్దాల ప్రభాకర్, గణేశం రమేష్ రెడ్డి, బుక్క ప్రసాద్ నాయక్, పెనుమల్లి శ్రీనివాసులు రెడ్డి, జమ్మన ఎల్లమ్మ, హెప్సీబా, తాళ్లూరు విజయలక్ష్మి తదితరులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య మాట్లాడారు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నాపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు ఏఎంసీ చైర్మన్ ఒక అలంకారం కాదని ఒక బాధ్యత అని తెలుసునన్నారు తండ్రి స్వర్గీయ గ్రంధి యానాదిశెట్టి వద్ద నుండి నేను చూస్తున్న అన్నారు ఆయన ఆశీస్సులతో ఎమ్మెల్యే దగుమాటి సహకారంతో ముందుకు వెళతానని తెలియజేశారు తెలుగుదేశం పార్టీ నన్ను ఎంతో ఆదరించిందని నన్ను ఏఎంసీ చైర్మన్ గా నియమించడం ఒక కల అని ఆ కలను నెరవేర్చిన ఘనత ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి దన్నారు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు అందరి సహకారంతో వ్యవసాయ మార్కెట్ కమిటీని ముందుకు తీసుకువెళ్తానన్నారు ఎమ్మెల్యే దగుమాటి సహకారంతో రైతులకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు పంట పొలాలలో లింక్ రోడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు కావలి పట్టణంలో ఎమ్మెల్యే దగుమాటి సొంత నిధులతో మా తండ్రి స్వర్గీయ గ్రంధి యానాదిశెట్టి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా నాకు ఏఎంసీ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు మా కుటుంబం ఎల్లవేళలా రుణపడి ఉంటుందని తెలియజేశారు మాకు ఇంతటి ఘన కీర్తికి కారణం ఎమ్మెల్యేఅన్నారు. ఎన్నడు జరగనంత అభివృద్ధి 15 నెలల్లో కావలి పట్టణాన్ని కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే దగుమాటి ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీనీ ముందుకు తీసుకు వెళతామని తెలియజేశారు

